నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

శనివారం
22 ఫిబ్రవరి
2025
పేజీలు 8

గుంటూరు
పల్నాడు

## కన్నీళ్లతో ఎరుపెక్కిన

# మిర్చి రైతుల కళ్లు

ధర దిగజారి ఎర్ర బంగారం రైతుల కళ్ళు ఎరుపెక్కాయి. మిర్చి వ్యాపారం లోకి దళారులు ప్రవేశించి రైతులను ఎడాపెడా దోచుకుంటున్నారు. పెట్టిన పెట్టుబడులు, వ్యవసాయ ఖర్చులు గిట్టుబాటు కాలేదని నీళ్లు ఇంకిన కళ్ళతో రైతులు ఆపన్న హస్తం కోసం నిరీక్షిస్తున్నారు. ధరల చదరంగంలో రైతులు పావులుగా మారి గుడ్లప్పగించి చూస్తున్నారు. దీనికి తోడు వైకాపా అధినేత జగన్ గుంటూరు మిర్చి యార్డుకు రావడంతో మిర్చి ఘాటు తగ్గి తెదేపా, వైకాపా మధ్య రాజకీయం కాక పుట్టిస్తోంది. గత ఏడాది ఇదే సీజన్లో క్వింటా మిర్చి రకాన్ని బట్టి రూ.19.వేల నుండి రూ.22 వేల వరకు ధర పలికింది. ప్రస్తుతం రూ.13 వేల నుంచి రూ. 15వేల వరకు మాత్రమే ధర ఉందని రైతులు చెబుతున్నారు. ఇటు ప్రభుత్వం, అటు మిర్చి బయ్యర్ల నుంచి మరో వాదన కూడా వినిపిస్తోంది. గత రెండేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది మిర్చి దిగుబడి మార్కెట్ యార్డుకు గణనీయంగా తరలివస్తోందని చెబుతున్నారు. సప్లై పెరగటం, డిమాండ్ తగ్గడంతో మిర్చి రేట్లు తగ్గిపోతున్నాయని చెబుతున్నారు. మార్కెట్ యార్డ్ లో మిర్చి ధరలు తగ్గించడానికి వ్యాపారులు నేలచూపు చూస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఈ పరిస్థితిలో అప్పుల పాలవుతున్న అన్నదాతలు నెత్తి మీద ఉన్న అప్పుల కుంపటివి దించుకునేందుకు వ్యాపారులు డిమాండ్ చేసిన రేటుకి మిర్చిని విక్రయించి వచ్చిన కాడికి డబ్బు తీసుకొని బిక్క ముఖం వేసి ఇంటి దారి పడుతున్నారు. ఇటీవల మిర్చి యార్డుకు వచ్చిన మాజీ సీఎం వైఎస్ జగన్ మిర్చి కొనుగోళ్లలో కూటమి ప్రభుత్వం అనుస రిస్తున్న విధానాలపై నిప్పులు చెరుగు తూ ఆరోపణాస్త్రాలు సంధించారు. ఇదిలా ఉండగా రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే మిర్చి కొనుగోలు, ధరల తగ్గుదలపై కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రికి లేఖ రాయడంతో పాటు మిర్చి కొనుగోలు ఆవశ్యకతను కేంద్ర. పెద్దలకు వివరించారు...

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో



అంతర్జాతీయ వాణిజ్య రంగంలో గుంటూరు మిర్చికి మంచి గిరాకీ ఉంది. ఇక్కడికి ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు పొరుగు రాష్ట్రాల్లోని పలు ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మిర్చి తరలి వస్తోంది. గత రెండేళ్లతో పోల్చుకుంటే ఏడాది దేశవ్యాప్తంగా మిర్చి సాగు పెరగడంతో పాటు దిగుబడులు పెరిగాయి. దీంతో అంతర్జాతీయ మార్కెట్లో మిర్చి ధర పతనమవుతున్నట్లు బయ్యర్లు, వ్యాపారులు, చెబుతున్నారు. ఈ వాస్తవం తెలిసి కూడా కొంతమంది రాజకీయ నాయకులు మిర్చి రైతుల రాజకీయ సమస్యగా ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం తప్ప రైతులకు ఒరిగింది ఏమీ లేదు.. వాస్తవాలు పరిశీలిస్తే ఈ ఏడాది.ధరల చదరంగంలో మిర్చి రైతులు నిలువునా దగా పడ్డారు. దీంతో రైతులు మండిపోతున్నారు. కారణాలు ఏమైనా కావచ్చు గత రెండేళ్లతో పోల్చుకుంటే ఈ ఏడాది పెట్టుబడును భారీగా పెరగడంతో పాటు మిర్చి ధరలు నానాటికి దిగజారిపోతున్నాయి. అంతర్జాతీయ ధరలను తమ గుప్పెట్లో పెట్టుకుని కొంతమంది వ్యాపారులు తక్కువ రేటుకు కొనేందుకు మిగతా 3వ పేజీలో

- నేల చూపు చూస్తున్న కొనుగోలుదారులు
- దిగుబడి పెరగటమే ధరల పతనానికి కారణమా
- రాజకీయ చట్రంలో కూరుకుపోతున్న రైతులు
- అగ్గి రాజేసిన జగన్ పర్యటన
- మిర్చి కొనుగోళ్లపై సీఎం చంద్రబాబు కేంద్రంతో మంతనాలు
- క్వాలిటీ లేదని కొనుగోళ్లకు కొర్రి







## రూ.46.60 లక్షల విలువగల సెల్ ఫోన్ల రికవరీ

- వెంటనే పోలీసులకు ఫిర్యాదు చేయాలి
- యజమానులకు అందజేసిన అదనపు ఎస్పి జివి రమణమూర్తి





**గుంటూరు క్రైమ్, మేజర్ న్యూస్ :** గుంటూరు జిల్లా పోలీసులు పెద్ద ఎత్తున సెల్ఫోన్లను రికవరీ చేశారు. అదనపు ఎస్పీ జీవి రమణమూర్తి శుక్రవారం ఫోన్లను సంబంధిత యజమానులకు అప్పగించారు. పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. జిల్లా వ్యాప్తంగా సుమారు 234 ఫోన్లను పోలీసులు రికవరీ చేశారు. వీటి విలువ సుమారు రూ. 46.60 లక్షలు ఉంటుంది. వీటిలో కొన్ని ఫోన్లు చోరీకి గురైనవి కాగా, మరికొన్ని పోగొట్టుకున్న ఫోన్లు ఉన్నాయని రమణమూర్తి తెలిపారు. ఫోన్లో రికవరీలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీసులు సమర్ధవంతంగా పనిచేస్తున్నారు. గతంలో కూడా పెద్ద ఎత్తున ఫోన్లు రికవరీ చేసి బాధ్యతలకు అందజేశారు. దీనిపై శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయ కాన్ఫరెన్స్ హాలులో బాధితులకు అందజేసిన జిల్లా అదనపు ఎస్పీ(అడ్మిన్) జీవి రమణ మూర్తి బాధితులకు వాటిని అందజేశారు. ప్రస్తుత కాలంలో సమాచార చేరవేతకు, వినోదానికి, విజ్ఞానం కోసం మొబైల్ ఫోన్లు ఎంతో ఉపయోగపడుతున్నాయి.చాలా సందర్భాల్లో ప్రజలు తమ సెల్ ఫోన్లను పోగొట్టుకోవడం లేదా దొంగలింపబడటం వలన చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ఏమి చేయాలో దిక్కు తోచని పరిస్థితుల్లో పోలీసుల ను ఆశ్రయిస్తున్నారు. పోలీసు లు పోయిన సెల్ ఫోన్ల వివరాలను బట్టి సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి, వాటిని వెతికి ఎటువంటి రుసుము చెల్లింపు లేకుండా బాధితులకు అందజేస్తున్నారు. దీంతో బాధితులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఎవరైనా ప్రజలు తమ మొబైల్ పోగొట్టుకున్నా లేదా దొంగిలించబడిన మిగతా 3వ పేజీలో



## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండండి

**ప్రిసైడింగ్, పోలింగ్ అధికారులు సమన్వయంతో పనిచేయాలి**
**జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఆదేశం**

గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో

ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా కొనసాగించేందుకు ప్రిసైడింగ్, పోలింగ్ మిగతా 3వ పేజీలో

# విద్యావంతులారా.. ఆలోచించండి

**గుంటూరు జిల్లా నేటి దినపత్రిక సూర్య బ్యూరో**




## ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నసీర్ అహ్మద్

గత తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు యువత, ఉద్యోగులకు సీఎం చంద్రబాబు నాయుడు ఎంత మేలు చేశారో గుర్తు చేసుకోవాలని, అదే జగన్ అధికారంలో ఉండగా ఉద్యోగాలు లేక నిరుద్యోగులు, వేధింపులతో ఉద్యోగులు ఎంత ఇబ్బందులకు గురయ్యారో విద్యావంతులు ఒక్కసారి ఆలోచించుకోవాలని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే మొహమ్మద్ నసీర్ అహ్మద్ అన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారంలో ఆలపాటి రాజాను గెలిపించాలని కోరుతూ బుధవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలో ఆక్స్‌ఫర్డ్ విద్యా సంస్థలు, వాసవి కాంప్లెక్స్ తదితర ప్రాంతాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ అహ్మద్ పట్టభద్రులను కలిసి మాట్లాడారు. రాష్ట్రంలో ఎనిమిది నెలల కాలంలో జరిగిన ప్రగతి గురించి వారికి వివరించారు. పారిశ్రామికంగా గత ఐదేళ్ల కాలంలో రాష్ట్రం ఎంత వెనుబడింది.. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఎలాంటి పురోగతి సాధించిందనే విషయాలను వారితో చర్చించారు. విద్యావేత్త, సీనియర్ రాజకీయ నాయకులు ఆలపాటి రాజేంద్ర ప్రసాద్ గెలుపు ద్వారా గుంటూరు జిల్లా యువత సత్తాను చాటి చెప్పాలని సూచించారు. రాష్ట్రం బాగుండాలంటే, యువతకు ఉన్నత ఉద్యోగావకాశాలు రావాలంటే ప్రణాళిక, విజన్ ఉండాలని, సీఎం చంద్రబాబు నాయుడు విజనరీ ఉన్న నాయకుడని చెప్పారు. 1996లో 2020 విజన్‌ను ప్రకటించి హైదరాబాద్‌లో హైటెక్ సిటీ నిర్మించారని, ఇప్పుడు యువత ఐదెంకల జీతాలు తీసుకుంటుందంటే సీఎం చంద్రబాబు ఘనతేనని స్పష్టం చేశారు. మళ్లీ స్వర్ణాంధ్ర 2047 విజన్‌తో రాష్ట్రాన్ని ప్రపంచం మన వైపు చూసేలా తీర్చిదిద్దుతున్నారని, దీనికి విద్యావంతులు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. మాజీ మంత్రి ఆలపాటి రాజాకు ప్రథమ ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని విన్నవించారు ఈ కార్యక్రమంలో ఆక్స్ఫర్డ్ స్కూల్ చైర్మన్ మరెడ్డి, గుంటూరు ఈస్ట్ అబ్జర్వర్ గంజాం రాఘవేంద్ర, కొనకళ్ళ సత్యం డిప్యూటీ మేయర్ సజీల, పద్మావతి వంగర ఏడుకొండలు, రజాక్ తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా 27న సాధారణ సెలవు

**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ శాసన మండలిలోని కృష్ణా- గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గము ఎన్నికకు సంబంధించి షెడ్యూల్ ని విడుదల చేశారు. షెడ్యూల్ ప్రకారం ఈనెల 27.వ తేదీ(గురువారం) ఉదయం గం. 8.00 ని.ల నుండి సాయంత్రం గం.4.00 ని.ల వరకు ఎమ్మెల్సీ ఎన్నికల పోలింగ్ జరుగుతుంది.. ఈ మేరకు ఎన్నికల అధికారులు కొన్ని సూచనలు చేశారు. రాష్ట్ర ఎన్నికల అధికారి, సూచనల మేరకు పోలింగ్ రోజు అనగా 27న అన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ కార్యాలయములలోని ఉద్యోగస్తులు ప్రత్యేక సాధారణ సెలవు వినియోగించుకోవచ్చని తెలిపారు. ఈ మేరకు ఎన్నికల కమిషన్ అనుమతి ఇచ్చింది. అలాగే తేది.27న పని చేయు అన్ని ప్రైవేట్ వ్యాపార మేనేజ్మెంట్ / అథారిటీస్, ట్రేడింగ్స్, ఇండస్ట్రియల్ అండర్ టేకింగ్స్ లేదా ఇతర సంస్థలు, వారి కార్యాలయములలో పనిచేయు ఉద్యోగస్తులు ఎవరైననూ ఈ ఎన్నికలకు రిజిస్టర్డు ఓటర్లు అయినచో వారికి ఓటు హక్కును వినియోగించుకోవచ్చు 27 వ తేదీ (గురువారం) ఉదయం గం. 8.00 ని.ల నుండి సాయంత్రం గం.4.00 ని.ల వరకు అనుమతిని / ఆలస్యపు అనుమతిని / షిఫ్ట్‌ల సర్దుబాటు విధులకు గైర్హాజరు అనుమతించాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది.

# కన్నీళ్లతో ఎరుపెక్కిన మిర్చి రైతుల కళ్లు







(మొదటి పేజీ తరువాయి)

కాచుకొని కూర్చున్నారు. అదును చూసి దెబ్బకొట్టారు. నిరుడు ఇదే సీజన్‌లో క్వింటాకు రూ.22 వేల చొప్పున వెచ్చించిన కొనుగోలు దారులు.. ఈ ఏడాది సీజన్ నాటికి ధరలను అమాంతం తగ్గించారు. కొనుగోలు దారుల వ్యూహానికి ధరలు నేలచూపులు చూస్తుండడంతో ఎర్ర బంగారం రైతులు బోరుమంటున్నారు. నిరుడు క్వింటా మిర్చిని రూ.22 వేల నుంచి రూ.23 వేల మధ్య కొనుగోలు చేయడంతో ఈ ఏడాది అన్నదాతలు ఈ పంట సాగుకు ఆశలు పెంచుకున్నారు. తెగుళ్లను అదుపు చేసేందుకు వేలాది రూపాయలు పెట్టుబడులుగా పెట్టారు. ఈ ధర మరికొంత పెరుగుతుందేమోనని కొందరు రైతులు కోల్డ్ స్టోరేజీల్లో భద్రపర్చుకున్నారు. అయినా ఇప్పుడు ధరలు దారుణంగా తగ్గడంతో నెత్తీనోరూ బాదుకుంటున్నారు.గత సీజన్ వరకు మిర్చి ధర 21వేలకు పైగా పలికింది. అయితే.. సడెన్‌గా ఈ ఏడాది రూ.13 వేలకు పడిపోవడం రైతులు షాక్ కు గురయ్యారు. అంతేకాదు క్వాలిటీ లేదంటూ కొన్ని చోట్ల తొలి కోత కాయ కూడా 10 వేలు నుంచి 12 వేలకే అడుగుతున్నారు. దాంతో మహమ్మారి తెగుళ్ల నుంచి పంటను కాపాడుకున్న మిర్చి రైతులు లబోదిబోమంటన్నారు. ధర పతనంతో ఆందోళనలకు దిగారు. ఈ క్రమంలోనే.. వైసీపీ అధినేత జగన్.. గుంటూరు మిర్చి యార్డ్‌ను సందర్శించడం కాకరేపింది. మిర్చి రైతులను పరామర్శించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కరాకు సుమారుగా రూ.లక్ష పైగా పెట్టుబడి పెట్టారు. స్థానికంగా కూలీల కొరత ఏర్పడటంతో ఇతర రాష్ట్రాల నుంచి వాహనాల్లో కూలీలను తెప్పించుకొని మరీ మర్చి పంటలు కోశారు. మిర్చి తోటల వద్ద కూలీలకు అన్ని సౌకర్యాలూ కల్పించారు. ఇలా మిర్చి కోతలకే ఎకరానికి సుమారు రూ.30 వేలకు పైగా పెట్టుబడి పెట్టారు. కానీ.. ఇంతలా శ్రమించి మిర్చిని కోసి మార్కెట్‌కు తీసుకెళ్తే ధరలు మాత్రం దారుణంగా పతనమై కన్పిస్తున్నాయి. నాణ్యతను బట్టి బహిరంగ మార్కెట్లో క్వింటా మిర్చి ధర రూ.10 వేల నుంచి రూ.12 వేల వరకు మాత్రమే పలుకుతోంది. దీంతో మిర్చి రైతుకు కంటతడి తప్ప మరేమీ లేకుండా పోతోంది. మరుసటి ఏడాది వరకూ కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ ఉంచుదామంటే ఇప్పుడు పెట్టుబడులు పూడే మార్గం కన్పించడం లేదు. పైగా నిరుటి అనుభవం దృష్ట్యా అప్పటి ధర ఎలా ఉంటుందోనన్న అనుమానాలు వెంటాడుతున్నాయి. దీంతో కొందరు రైతులు ఇదే ధరలకు తెగనమ్ముకుంటుండగా.. మరికొందరు రైతులు మాత్రం తమ పంటను కల్లాల్లోనే నిల్వ ఉంచుకొని ధరల పెరుగుదల కోసం ఎదురుచూస్తున్నారు.ఈ సందర్భంగా.. మిర్చి పంటకు గిట్టుబాటు ధర కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు జగన్. 13వేల ధరతో మిరప రైతులకు పెట్టుబడి కూడా దక్కని పరిస్థితి నెలకొందన్నారు. వెంటనే పంటలకు మద్దతు ధరలు కల్పించాలని.. లేనిపక్షంలో రైతుల తరపున పోరాటాలకు దిగుతామని జగన్ హెచ్చరించారుఇక.. రైతుల ఆందోళనలతో మిర్చి ధరలపై సీఎం చంద్రబాబు సమీక్ష చేశారు. మిర్చి రైతులను ఆదుకోవాలంటూ కేంద్రానికి లేఖ రాశారు. ధరల స్థిరీకరణ నిధి కింద రేటు పెంచాలని విజ్ఞప్తి చేశారు. వర్షాల కారణంగా ఏపీలో మిర్చి పంటలు దెబ్బతిన్నాయని.. మిర్చి రైతుల సమస్యను ప్రత్యేక కేసుగా గుర్తించాలని కేంద్రాన్ని కోరారు. అలాగే.. ఢిల్లీ పర్యటనలో మిర్చి రైతుల ఇబ్బందులను కేంద్రం దృష్టికి తీసుకెళ్లాలని సీఎం చంద్రబాబు నిర్ణయించారు.మరోవైపు.. మిర్చి రైతుల విషయంలో జగన్ కామెంట్స్‌పై ఏపీ వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు రియాక్ట్ అయ్యారు. జగన్ తీరు కరెక్ట్ కాదని.. మిర్చికి మద్దతు ధర పెడితే అంతకుమించి రేటు పలకదని గుర్తుంచుకోవాలన్నారు. మిర్చి రైతుకు ఎక్కువ మేలు చేయాలనేదే తమ ప్రయత్నమని.. కేంద్రంతో నిరంతరం సంప్రదింపులు చేస్తున్నామని అచ్చెన్నాయుడు తెలిపారు. ఎగుమతులు పెంచి, గిట్టుబాటు కల్పిస్తేనే మిర్చి రైతు శాంతిస్తాడు. లేదంటే ధరల కోసం రోడ్డెక్కే పరిస్థితి వస్తుందని భావిస్తున్నారు. రైతుల మాత్రం మిర్చి కొనుగోలు గత ప్రభుత్వం తీరును మాత్రం మెచ్చుకుంటున్నారు. ఈ వాస్తవాన్ని గ్రహించి మిర్చి రైతులు మరింత అసంతృప్తికి గురికాకుండా చూసుకోవాల్సిన బాధ్యత కూటమి ప్రభుత్వంపై ఉంది..

## రాష్ట్ర హోమ్ మంత్రిని కలసిన నరసరావుపేట శ్యాసనసభ్యులు డా॥చదలవాడ అరవింద బాబు

**నరసరావుపేట, మేజర్ న్యూస్ :** నరసరావుపేటలో సాయి సాధన చిట్ ఫండ్ యజమాని కోట్ల రూపాయలు వసూలు చేసుకొని రిమాండ్ పై జైల్లో ఉన్న పాలడగు పుల్లారావు చిట్ ఫండ్ బాధితులు గత 20 రోజులనుండి ఒక తాటిపై వచ్చి సమావేశాలు నిర్వహిస్తూ న్యాయం కోసం స్థానిక ఎమ్మెల్యే చదలవాడ అరవింద బాబు ఆధ్వర్యంలో న్యాయంకోసం బాధితులతో కలిసి హోంమంత్రి అనితను కలిశారు బాధితులకు సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తానని చెప్పిన హోం మంత్రి అనిత అనంతరం సాయి సాధన చిట్ ఫండ్ బాధితులు హోంమంత్రి అనితకు వినతిపత్రం అందజేశారు సాయి సాధన చిట్ఫండ్ పుల్లారావు కు సహకరించిన సీఐ శివప్రసాద్ మరి కొందరు అధికారుల మీద విచారణ చేపట్టాలని గుంటూరు రేంజ్ ఐజికి హోంమంత్రి అనిత ఆదేశాలు.

## రూ.46.60 లక్షల విలువ గల సెల్ ఫోన్ల రికవరీ

(మొదటి పేజీ తరువాయి)

వెంటనే పోలీసు హెల్ప్‌లైన్ నంబర్ 8688831574 లేదా సి ఈ ఐ ఆర్ వెబ్సైట్ నందు ఫిర్యాదు చేయాలని తెలిపారు. ఈరోజుల్లో సెల్ ఫోన్లను ఉపయోగించుకుని సైబర్ నేరగాళ్లు ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని అడ్మినియస్‌కి రమణ మూర్తి తెలిపారు. అధిక నగదు/ ఉద్యోగం/ వ్యాపారం వంటి వాటిని ఆశచూపుతూ, ప్రజల ఖాతాల నుండి నగదు కొట్టేస్తూ మోసాలకు పాల్పడుతున్నారని చెప్పారు. సైబర్ నేరాలకు కూడా పాల్పడుతున్నారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండి, నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సైబర్ నేరగాళ్లు చేసే ఫోన్ కాల్స్ కు భయపడకుండా ఆ ఫోన్ కాల్స్ ను వెంటనే బ్లాక్ చేసి మీ దగ్గరలోని పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేయాలని చెప్పారు. లేదా జాతీయ సైబర్ భద్రత టోల్ ఫ్రీ నెంబర్ 1930 అనే నెంబర్కు గాని ఈ సమాచారాన్ని ఇచ్చి క్షేమంగా ఉండాలని అవగాహన కల్పించారు. ప్రజలు ఎవరైనా తమ ఇంటి నుండి వేరే గ్రామాలకు ప్రయాణం చేసేటప్పుడు తమ గృహ రక్షణ కొరకు పోలీస్ శాఖ తరఫున ఉచితంగా అందించే ఎల్ హెచ్ ఎం ఎస్ సేవను ఉపయోగించుకుని సీసీ కెమెరాలను అమర్చుకుని, నిశ్చింతగా ఉండాలని అదనపు ఎస్పీ(అడ్మిన్)గారు సూచించారు. ద్విచక్ర వాహనాలను ఇంటి వద్ద గానీ/ఏదైనా ప్రదేశంలో గానీ పార్క్ చేసేటప్పుడు వాటికి వీల్ లాక్ ను అమర్చుకోవాలని సూచించారు..దీని వలన ఎవరైనా వాహనం దొంగిలిస్తే వెంటనే మనం పసిగట్ట వచ్చని తెలిపారు.సెల్ఫోన్లను రికవరీ చేసి బాధితులకు అందజేయడంలో కృషి చేసిన ఐటీ కోర్ సీఐ నిషార్ భాష, హెడ్ కానిస్టేబుల్స్ కిషోర్, శ్రీధర్, ఇమాం సాహెబ్, గౌస్ భాష,మానస లనును, సీసీఎస్ హెడ్ కానిస్టేబుల్ రమేష్, కానిస్టేబుల్ కరీముల్లాలను అదనపు ఎస్పీ అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీతో పాటు పి సి ఆర్ సీఐ నరేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో అప్రమత్తంగా ఉండండి

(మొదటి పేజీ తరువాయి)

అధికారులను సమన్వయం చేసుకుంటూ అవసరమైన సహకారం అందిస్తూ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ బాధ్యత పర్యవేక్షణ చేయాలని ఎన్నికల రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మైక్రో అబ్జర్వర్లను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికలకు నియమించిన మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఉమ్మడి కృష్ణా - గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గ శాసన మండలి ఎన్నికల జనరల్ అబ్జర్వర్ వి. కరుణ, రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ పోలింగ్ ప్రక్రియను సమర్ధవంతంగా, పారదర్శకంగా నిర్వహిస్తున్నట్లు ఓటర్లలో మరింతగా కాన్ఫిడెన్స్ ను పెంచేందుకే ఎన్నికల సంఘం ప్రతి పోలింగ్ కేంద్రంలోను అబ్జర్వర్ తరుపున మైక్రో అబ్జర్వర్లను నియమించటం జరిగిందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు పోలింగ్ అధికారులు పోలింగ్ డే ముందు రోజు డిస్టిబ్యూషన్ సెంటర్ల నుంచి పోలింగ్ మెటీరియల్ ను తీసుకోవటం, పోలింగ్ రోజు పోలింగ్ కేంద్రంలో ఏర్పాట్లు, పోలింగ్ నిర్వహణ, తిరిగి పోలింగ్ మెటీరియల్ రిసెప్షన్ కేంద్రాల్లో అప్పగించే వరకు అన్ని ప్రక్రియలో పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ డే కి ముందు రోజు డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుంచి పోలింగ్ అధికారులు తీసుకున్న మెటీరియల్ ను పూర్తి స్థాయిలో పరిశీలించాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం ప్రిసైడింగ్ అధికారులు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించి అవసరమైన సహకారం అందించాలన్నారు. ఎన్నికల కమిషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం బ్యాలెట్ బాక్స్ లు పోలింగ్ కు సిద్ధం చేయటం, అభ్యర్థుల ఏజెంట్లకు గుర్తింపు కార్డుల జారీ, నిర్దేశించిన సమయానికి ఉదయం 8.00 గంటలకు పోలింగ్‌ను ప్రిసైడింగ్ అధికారులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్ సమయంలోను పోలింగ్ అధికారులు నిర్దేశించిన విదులు సక్రమంగా నిర్వర్తించేలా పర్యవేక్షించాలన్నారు. పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్స్‌లు సక్రమంగా సీల్డ్ వేయటం, ప్రిసైడింగ్ అధికారులు నిర్దేశించిన ఫారాలు సక్రమంగా పూర్తి చేసే ప్రక్రియలోను సహకారం అందించాలన్నారు. బ్యాలెట్ బాక్స్ లను పోలింగ్ కేంద్రాల నుంచి పూర్తి రక్షణతో రిసెప్షన్ కేంద్రాలకు తరలించి, అప్పగించేలా పర్యవేక్షణ చేయాలన్నారు. మైక్రో అబ్జర్వర్లు పర్యవేక్షించాల్సిన అంశాలను పూర్తి స్థాయిలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్ వివరించారు. బ్యాలెట్ బాక్స్ ను పోలింగ్ కు సిద్ధం చేయుట, సీల్డ్ చేసే ప్రక్రియ పైన హ్యాండ్స్ ఆన్ శిక్షణను అందించారు. సమావేశంలో మైక్రో అబ్జర్వర్లుగా నియమించిన బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## రామలింగేశ్వస్వామి గుడి ఘాట్‌రోడ్ పనులు వేగంగా పూర్తి చేయాలి: జీవీ



**వినుకొండ మేజర్ న్యూస్**

రామలింగేశ్వరస్వామి ఆలయ ఘాట్ రోడ్ పనులను సందర్శించిన జీవీ

వినుకొండ రామలింగేశ్వరస్వామి ఆలయం, ఘాట్ రోడ్ పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు ప్రభుత్వ చీఫ్ విప్, ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు. ఇప్పటి వరకు సగం పనులు కూడా పూర్తి చేయలేదని వాటన్నింటిలో వేగం పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రానున్న 50 ఏళ్లు అవసరాలు దృష్టిలో పెట్టుకుని ఇబ్బందుల్లేకుండా వసతుల విషయంలో ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. రూ.2 కోట్లకుపైగా నిధులతో చేపట్టిన వినుకొండ రామలింగేశ్వరస్వామి దేవాలయ ఘాట్ రోడ్డు పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. డీఈ అశోక్, దేవాదయ శాఖ అధికారులను పిలిచి పనుల పురోగతి వివరాలు సమీక్షించారు. ఇంకా సగం కూడా కాకపోతే ఎలా అని, ఘాట్‌రోడ్ కాగానే అనుబంధ రోడ్లు కూడా పూర్తి చేయాల్సి ఉందన్నారు. అలానే ఘాట్ రోడ్ దెబ్బతినకుండా డ్రెయినేజీ నిర్మాణం, రాళ్లు జారి పడకుండా కొండ వాలులు బలోపేతం తప్పక చేపట్టాలన్నారు. పాదయాత్రగా కొండపైకి వచ్చేవారి కోసం దారి మొత్తం విద్యుదీకరణ, లైటింగ్ ఉండాలని సూచించారు. ఘాట్ రోడ్ మొత్తం ఆహ్లాదం, ఆధ్యాత్మికత ఉట్టిపడేలా, ఇది ఒక మంచి పర్యాటక క్షేత్రంగా కూడా విలసిల్లేలా వాస్తు ప్రకారం మాస్టర్ ప్లాన్ సిద్ధం చేయాలని పేర్కొన్నారు. కొండ మొత్తం పచ్చదనం పెంచాలని, వచ్చే భక్తులు, సందర్శకులకు అన్ని సౌకర్యాలు ఉండేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి, దేవాలయ, పంచాయతి రాజ్, అధికారులు జనసేన నాయకులు నాగ శ్రీను రాయల్, లాయర్ సైదారావు, పత్తి పూర్ణచంద్రరావు, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

### ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే డా.చదలవాడ



**నరసరావుపేట మేజర్ న్యూస్ :**

నరసరావుపేట పట్టణంలో 27 వ తేదీన జరగబోయే ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల సందర్భంగా పలు ప్రవేట్ కళాశాలు మరియు పాఠశాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ కార్యక్రమంలో నరసరావుపేట శ్యాసనసభ్యులు డా"చదలవాడ అరవింద బాబు పాల్గొని టీడీపీ జనసేన బీజేపీ కూటమి బలపరిచిన అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కు ఓటు వేయాలని కోరారు అభివృద్ధి సంక్షేమ కార్యక్రమలను కూటమి నేతలతో కలిసి ప్రచారం చేసారు...

## ఎమ్మెల్సీగా కె ఎస్ లక్ష్మణరావును గెలిపించండి



**తెనాలి, మేజర్ న్యూస్**

తల్లికి వందనం నిరుద్యోగ భృతి మహిళలకు పింఛన్ జాబ్ క్యాలెండర్ అంటూ ఎన్నికల్లో హామీలు గుప్పించి అధికారంలోకి వచ్చిన ప్రభుత్వం మహిళలకు నిరుద్యోగులకు ఏం చేసిందని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ములకా శివసామిరెడ్డి ప్రశ్నించారు. శుక్రవారం కొల్లిపర గ్రామంలో ఎమ్మెల్సీ కె ఎస్ లక్ష్మణరావు గెలుపును కోరుతూ ప్రచారం నిర్వహిస్తూ మహిళల్ని విస్తృతంగా కలిశారు. ఈ తొమ్మిది నెలలో నమ్మి ఓట్లేసిన రాష్ట్ర ప్రజలకు ఈ ప్రభుత్వం ఏం చేసిందో ఏం అరగపెట్టిందో చెప్పాలని ఆయన కోరారు. జాబ్ క్యాలెండర్ ప్రకటిస్తామని నిరుద్యోగ భృతి ఇస్తామని మాయమాటలు చెప్పి అధికారంలోకి వచ్చి 9 నెలలు గడిచిన గాని మహిళలు నిరుద్యోగులు యువకులు ఉన్నా పట్టించుకోకపోవడం అన్యాయం అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి కోట చంద్రశేఖర రావు మాట్లాడుతూ కేఎస్ లక్ష్మణ్ రావు చట్టసభల్లో ప్రజల వాణి వినిపించగల సత్తా గల శాసనమండలి సభ్యుడిని ఆయనను తిరిగి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజార్టీతో శాసనమండలికి పంపించాలని విజ్ఞప్తి చేశారు.

## సర్వేలను సకాలంలో పూర్తి చేయండి

### నోడల్ అధికారులకు కమిషనర్ ఆదేశాలు

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరంలో వార్డ్ సచివాలయాల వారీగా ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలను సకాలంలో పూర్తి అయ్యేలా నోడల్ అధికారులు పర్యవేక్షణ చేయాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం సర్వేల వేగవంతంపై నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశ మందిరంలో నోడల్ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ ప్రాధాన్యత సర్వేలైన మిస్సింగ్ సిటిజన్, జియో కోఆర్డినేట్, నాన్ రెసిడెంట్ ఏపి లను త్వరగా పూర్తి చేయడానికి వార్డ్ సచివాలయాల వారీగా యాక్షన్ ప్లాన్ మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే ఈ నెల 27న జరగనున్న కృష్ణా-గుంటూరు పట్టభద్రుల ఓటింగ్ కి సంబందించి ఓటు హక్కు వినియోగంపై అవగాహన కోసం శనివారం జరిగే స్వీప్ ర్యాలీలో, అనంతరం శ్రీ వెంకటేశ్వర విజ్ఞాన మందిరంలో జరిగే సమావేశంలో సచివాలయ కార్యదర్శులందరూ పాల్గొనేలా నోడల్ అధికారులు భాధ్యత తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరావు, సిహెచ్.శ్రీని వాస్, టి.వెంకట కృష్ణయ్య, నోడల్ అధికారులు పాల్గొన్నారు.



### సీఎం సహాయ నిధి నుండి

## ఇద్దరికీ చేయూత

### - మంత్రి సత్య కుమార్ యాదవ్

**అమరావతి మేజర్ న్యూస్ :**

అనారోగ్యంతో బాధపడుతూ ఆర్థిక స్తోమత లేక వైద్య చికిత్సలకు ఇబ్బంది పడుతున్న అభాగ్యులకు ఎన్డీఏ ప్రభుత్వం అండగా ఉంటుందని రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా ధర్మవరం ఎమ్మెల్యే, ఆరోగ్యశాఖ మాత్యులు సత్య కుమార్ యాదవ్ ఇరువురికి ఆర్థిక సహాయమును మంజూరు చేయించారు. ఈ సందర్భంగా మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ మెదడు కనితి సమస్యతో బాధపడుతున్న అనంతపురం జిల్లా శారద నగర కు చెందిన మందల అభిషేక్ కుమార్ చికిత్స కోసం దరఖాస్తు చేసుకోగా వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ .2, 50,000 రూపాయలను మంజూరు చేయడం జరిగింది అని తెలిపారు. మందల అభిషేక్ కుమార్ ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా చికిత్స కోసం ఆర్థిక సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అభిషేక్ కుమార్ బెంగళూరులోని ఫోర్టీస్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడని తెలిపారు. అదేవిధంగా వైయస్సార్ కడప జిల్లా పొద్దుటూరు మండలం తాళ్లమాపురం గ్రామానికి చెందిన సగలి అశోక్ రెడ్డి కాలేయ సమస్యతో బాధపడుతూ ఆర్థిక సహాయం కొరకు దరఖాస్తు చేసుకున్నారని, వారికి కూడా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద రూ.10 లక్షలు రూపాయలను మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. ఇందులో భాగంగా అశోక రెడ్డి కుటుంబమునకు ఆర్థిక స్తోమత లేకపోవడంతో ప్రభుత్వం ద్వారా ఈ సహాయాన్ని అందించడం జరిగిందని తెలిపారు. ప్రస్తుతం అశోక రెడ్డి హైదరాబాదులోని స్టార్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారని తెలిపారు. ఎన్డీఏ ప్రభుత్వం ఆరోగ్యం సరిగా లేని వారికి, అత్యవసరమైన చికిత్సలకు ఎల్లప్పుడూ అండదండలుగా ఉంటూ, వైద్య చికిత్సలకు నిధులను విడుదల చేస్తూ, కుటుంబ సభ్యులకు తోడునీడుగా ఉంటామని తెలిపారు.

## అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం



**నూజెండ్ల మేజర్ న్యూస్:**

మండలంలోని పెద్దవరం గ్రామంలోని పాఠశాలలో శుక్రవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవ సందర్భంగా తెలుగు భాషా పండుగ నిర్వహించారు. పాఠశాల విద్యార్థిని తెలుగు తల్లి వేషధారణలో ఎన్ని భాషలు నేర్చుకున్నా మాతృభాషను మరువకండి అని విద్యార్థులను కోరుతూ ఆకట్టుకుంది. పిల్లలకు పద్యాలు, కథలు, సామెతలు, పొడుపు కథలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. హెచ్ఎంగ ఘంటా నాగేశ్వరరావు మాట్లాడుతూ మాతృ మూర్తిని, మాతృ భూమిని మరియు మాతృభాషను ఎప్పటికీ మరువ కూడదు అని విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఎస్ఎంసి సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో ఆలపాటి గెలుపు ఖాయం : ఎమ్మెల్యే చదలవాడ



**నరసరావుపేట రూరల్, మేజర్ న్యూస్:**

ఈనెల 27న నరసరావుపేట పట్టణంలో జరగనున్న ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ గెలుపు ఖాయమని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు అన్నారు. శుక్రవారం ఎన్డీఏ నేతలు, కార్యకర్తలతో కలిసి ఎమ్మెల్యే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా నరసరావుపేట పట్టణంలోని ప్రైవేటు, ప్రభుత్వ కాలేజీలకు ఎమ్మెల్సీ ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి, ఆలపాటి గెలుపునకు సహకరించాలని కోరారు.

# సెల్లార్‌లు పార్కింగ్ కోసమే వినియోగించాలి

**ఇతర అవసరాలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తప్పవ్**

**కమర్షియల్ భవన యజమానులకు జీఎంసీ కమిషనర్ హెచ్చరిక**



**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలోని హాస్పిటల్స్, కమర్షియల్ భవనాలు సెల్లార్ లను పార్కింగ్ కోసమే వినియోగించాలని, ఇతర అవసరాలను వినియోగిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు స్పష్టం చేశారు. శుక్రవారం నగరపాలక సంస్థ ప్రధాన కార్యాలయంలోని కమిషనర్ చాంబర్ లో సెల్లార్ల వినియోగం, ప్రధాన రహదారుల్లో ట్రాఫిక్ నియంత్రణ అంశాలపై నగరపాలక సంస్థ పట్టణ ప్రణాళిక అధికారులు, ట్రాఫిక్ అధికారులు, ఐఎంఏ ప్రతినిధులతో సంయుక్త సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండు ప్రాంతాలైన హాస్పిటల్స్ రోడ్డు కమర్షియల్ భవనాలలో పార్కింగ్ కోసం కేటాయించిన సెల్లార్లను వేరే అవసరాలకు వాడుతూ, వాహనాలను రోడ్లపై పార్కింగ్ చేయుట వలన రోడ్లపై ట్రాఫిక్ నకు తీవ్ర అంతరాయం కలుగుతుందన్నారు. ఈ సమస్యను అధిగమించాలంటే నగర పాలక సంస్థ అధికారులు ట్రాఫిక్ పోలీసులతో కో ఆర్డినేట్ చేసుకొని సెల్లార్లను ఖాళీ చేయించి, సదరు ప్రాంతాలను పార్కింగ్ కొరకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని, అందుకు అవసరమైన సిబ్బందిని వాహనాలను సమకూర్చుకోవాలన్నారు. అంతేకాక చుట్టుగుంట ప్రధాన రహదారి నుండి పేరేచర్ల వరకు రోడ్డు ఇరువైపులా ఆక్రమణలకు గురై ఉన్నదని, ఆ రోడ్డు తో పాటు ప్రధాన రహదారుల మార్జిన్లు ఆక్రనలకు గురైన వాటిని గుర్తించి వెంటనే సదరు ఆక్రమణలను తొలగించి మరల ఆక్రమణలు జరగకుండా చర్యలు తీసుకోవాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. గుంటూరు నగరంలో ఆర్.టి.సి బస్టాండ్ వద్ద బస్సులను యద్దేచ్ఛగా ట్రాఫిక్ నకు అంతరాయం కలిగే రోడ్లపై పార్కింగ్ చేస్తున్నారని, బస్సులను రోడ్లపై పార్కింగ్ చేయకుండా ఆర్.టి.సి ఆర్.యం లేఖ రాయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు నగరంలో ట్రాఫిక్ క్రమబద్దీకరించుటకు సిటీ ప్లానర్ ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేయాలని, సదరు కమిటీలో పోలీస్ డిపార్టుమెంటు, సీనియర్ సిటిజెన్ అసోసియేషన్, రేట్ పెయర్స్ అసోసియేషన్, మెడికల్ షాప్స్ ఓనర్స్, ఐఎంఏ మరియు బిల్డింగ్ అసోసియేషన్ తో ఏర్పాటు చేసి ట్రాఫిక్ క్రమబద్దీకరణకు వారి సూచనలు సలహాలు తీసుకోవా లన్నారు. సమావేశంలో డిసిపి సూరజ్ కుమార్, ఏసిపి రెహ్మాన్, తూర్పు ట్రాఫిక్ సిఐ అశోక్ కుమార్, ఐఎంఏ ప్రతినిధులు డాక్టర్ సుబ్బారాయుడు, డాక్టర్ సాయి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# మాతృభాషలో విద్యాబోధనతోనే వ్యక్తి వికాసం సాధ్యం

**- జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి**



**గుంటూరు మేజర్ న్యూస్:**

దేశ భాష లందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణ దేవరాయల స్ఫూర్తితో తెలుగుబాషాభివృద్ధికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి చేస్తున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. అంతర్జాతీయ మాతృభాష దినోత్సవం సందర్భంగా శుక్రవారం కలెక్టరేట్ ఆవరణలో ఉన్న తెలుగు తల్లి విగ్రహానికి అయన పూలమాలలు వేశారు. ఈ సందర్బంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ దేశంలోనే అధికంగా మాట్లాడే బాషల్లో తెలుగు భాష మూడో స్థానంలో ఉందన్నారు. ప్రభుత్వ కార్యాలయాల్లో తెలుగు బాషలోనే ఉత్తర ప్రత్యుత్తరాలు జరగాలన్న ఆదేశాలను వాస్తవ రూపంలోకి తీసుకు రావాలని అయన కూటమి ప్రభుత్వాన్ని కోరారు. అమ్మలా లాలించే, నాన్నలా కాపాడే మాతృ బాషను పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని ఆళ్ళ హరి అన్నారు. కార్యక్రమంలో రెల్లి నేత సోమి ఉదయ్ కుమార్, బాలాజీ, నరసింహారావు రెల్లి, అలా కాసులు, కదిరి సంజయ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు ఆలపాటిని గెలిపించాలి



**నకరికల్లు, మేజర్ న్యూస్**

నకరికల్లు మండలంలో చల్లగుండ్ల అడ్డ రోడ్డు, తిప్పాపురం నకరికల్లు గ్రామంలో ప్రైవేట్ విశ్వశాంతి హై స్కూల్ , అక్షర హై స్కూల్, ప్రభుత్వ దివ్యంగుల హై స్కూల్ ఎంపీపీ ఎలిమెంటరీ స్కూల్‌లో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులను కలిసిఉమ్మడి కృష్ణ - గుంటూరు జిల్లాల కూటమి బలపరిచిన పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి ఆలపాటి రాజేంద్రప్రసాద్ కి 1 అంకె ప్రథమ ఓటు వేయాలని జిల్లా లీగల్ సెల్ ప్రధాన కార్యదర్శి షేక్ అలీబాష కోరారు. ఆలపాటి రాజేంద్ర ప్రసాద్‌కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి, వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు షేక్ రెహ్మాన్ కంటు శ్రీను సర్పంచ్ శ్రీను ఓంకార్ తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సమక్షంలోనే రీసర్వే చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు**



**ముప్పాళ్ల, మేజర్ న్యూస్ :**

రైతుల సమక్షంలోనే రీసర్వే చేయాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు అధికారులను ఆదేశించారు. సంబంధిత రైతుతోపాటు, చుట్టుప్రక్కల రైతులను కూడా పిలవాలని సూచించారు. మండలంలోని నార్నెపాడు గ్రామంలో జరుగుతున్న భూముల రీ సర్వే ప్రక్రియను కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. సంబంధిత భూముల రికార్డులను పరిశీలించారు. సర్వే నంబర్ల ఆధారంగా రైతువారీగా భూ విస్తీర్ణం పై ఆరా తీశారు. గ్రామంలోని భూముల వివరాలను సమగ్రంగా తమకు అందజేయాలని, రీ సర్వే ను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. వెబ్ ల్యాండ్ రికార్డుల ప్రకారం రీ సర్వే ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో రీసర్వే జరుగుతున్న పనిని పరిశీలించారు. ఈ పర్యటనలో సత్తెనపల్లి రెవెన్యూ డివిజనల్ అధికారి రమణకాంత్ రెడ్డి, తహసీల్దార్ భవానీ శంకర్ , ఇతర సర్వే, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరగాలి

**కాల్వల్లో వ్యర్థాలు వేస్తే అపరాధ రుసుం విధించండి**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో ఇంటింటి చెత్త సేకరణ నూరు శాతం జరిగేలా ప్రజారోగ్య కార్యదర్శులు భాధ్యత తీసుకోవాలని, రోడ్ల మీద, కాల్వల్లో వ్యర్థాలు వేసే వారిని గుర్తించి అపరాధ రుసుం విధించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం కమీషనర్ తమ రోజు వారీ పర్యటనలో భాగంగా సాయి నగర్, అంకిరెడ్డిపాలెం, ఏటి అగ్రహారం, శ్రీరాం నగర్ తదితర ప్రాంతాల్లో అభివృద్ధి, పారిశుధ్య పనులను పరిశీలించి, అధికారులకు తగు ఆదేశాలు జారీ చేశారు.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజారోగ్య కార్మికుల రేషనలైజేషన్ పూర్తి అయినందున వార్డ్ సచివాలయాల వారీగా పారిశుధ్య పనులను డ్రైవ్ మోడ్ లో చేపట్టాలన్నారు. చెత్త సేకరణ, డ్రైన్ల శుభ్రంపై ఫిర్యాదులు రావాడానికి వీలు లేదని, అందుకు తగిన విధంగా ఉదయం ఇంటింటి చెత్త సేకరణ, మధ్యాహ్నం గ్యాంగ్ వర్క్ ద్వారా



పారిశుధ్య పనులు చేపట్టాలన్నారు. కార్యదర్శులు, కార్మికులు అత్యవసరం అయితే తప్ప ముందస్తు అనుమతి లేకుండా సెలవులు తీసుకోకూడదన్నా రు. అంకిరెడ్డిపాలెంలో ప్రజలతో స్థానిక సమస్యలపై మాట్లాడి ఆయా సమస్యల పరిష్కారానికి విభాగాల వారీగా ప్రతిపాదనలు సిద్దం చేయాలని ఇంజినీరింగ్, ప్రజారోగ్య అధికారులను ఆదేశించారు. ఏటి అగ్రహారం రిజర్వాయర్ పంప్ హౌస్ ని పరిశీలించి,ర్ రానున్న వేసవి దృష్ట్యా అన్ని మోటార్లు వర్కింగ్ లో ఉండేలా చర్యలు తీసుకోవాలని, రిజర్వాయర్ పరిధిలో పైప్ లైన్ లీకుల మరమత్తులు పూర్తి చేయాలని ఆదేశించారు. పర్యటనలో డిఈఈలు శ్రీనివాస్, మధుసూదన్, ఇంజనీరింగ్, ప్రజారోగ్య అధికారులు, సచివాలయ కార్యదర్శులు పాల్గొన్నారు.

# మాజీ మంత్రి వర్యులు సత్తెనపల్లి నియోజకవర్గ శాసనసభ్యులు

**కార్మికులు, ఉద్యోగుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు**

**నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**



**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**

నగరపాలక సంస్థలో పని చేసే కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి ప్రతి నెల ప్రత్యేకంగా గ్రీవెన్స్ నిర్వహిస్తున్నా మని, కార్మికులు, ఉద్యోగులు తమ సమస్యలపై నేరుగా తమకు అర్జీలు, ఫిర్యాదులు అందించవచ్చని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం నగరపాలక సంస్థ కార్మికులు, ఉద్యోగులు సమస్యల పరిష్కారం కొరకు వర్కర్స్ గ్రీవెన్స్ ని కమిషనర్ ఛాంబర్ లో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ విభాగాల వారీగా కార్మికులు, ఉద్యోగుల సమస్యల పరిష్కారంకు ప్రతి నెల వర్కర్స్ గ్రీవెన్స్ నిర్వహిస్తామని, గ్రీవెన్స్ లో అందే అర్జీలను, ఫిర్యాదుల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి సారించాలని విభాగాధిపతులకు స్పష్టం చేశారు. కార్మికులు కూడా తమకు అందే జీతాలు, ఇతర అలవెన్స్ ల సమస్యలపై గ్రీవెన్స్ లో నేరుగా తమ దృష్టికి తేవాలన్నారు. కార్యక్రమంలో సిఎంఓహెచ్ డాక్టర్ అమృతం, విభాగ సూపరిడెంట్లు, సిబ్బంది పాల్గొన్నారు.

## సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగంపై సంపూర్ణ నిషేధం

**– మార్చి 1 నుండి అమలు - నగర కమిషనర్ పులి శ్రీనివాసులు**

**గుంటూరు నగర పాలక సంస్థ, మేజర్ న్యూస్ :**



గుంటూరు నగరపాలక సంస్థ పరిధిలో మార్చి 1 నుండి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయంపై సంపూర్ణ నిషేధం అమలులో ఉంటుందని, ప్రజారోగ్య రక్షణ దృష్ట్యా నగర ప్రజలు, వ్యాపార సంస్థలు నిషేధంపై నగరపాలక సంస్థకు సహకరించాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ (అమెండ్మెంట్ రూల్స్) 2021 ప్రకారం 120 మైక్రాన్ల కంటే తక్కువ మందం కల్గిన ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు, నాన్ ఓవెన్ ప్లాస్టిక్ బ్యాగ్స్ (చదరపు మీటర్ కి 60 గ్రాముల కన్నా తక్కువ బరువు) ఉత్పత్తి, స్టోర్ చేయడం, వినియోగం, విక్రయాన్నికేంద్ర పర్యావరణ శాఖ నిషేధించిందన్నారు. అలాగే సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ని కూడా నిషేధించడం జరిగిందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ ఇయర్ బడ్స్, ప్లాస్టిక్ స్టిక్స్ ఉన్న బెలూన్లు, ప్లాస్టిక్ జెండాలు, క్యాండీ స్టిక్స్, ఐస్ క్రీమ్ స్టిక్స్, అలంకరణ కోసం వినియోగించే థర్మాకోల్, ప్లాస్టిక్ ప్లేట్స్, కప్స్, గ్లాసులు, ఫోర్క్స్ స్పూన్లు, కత్తులు, స్ట్రాలు, ట్రేలు, స్వీట్ బాక్స్ ల్లో ప్యాకింగ్ ప్లాస్టిక్, ప్లాస్టిక్ ఇన్విటేషన్ కార్డ్ లు, సిగరెట్ ప్యాకెట్స్, 100 మైక్రాన్ల కన్నా తక్కువ మందం కల్గిన ఫ్లెక్సీ బ్యానర్లు, స్టిరర్స్ వంటి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం, విక్రయం నిషేధం అమలులో ఉంటుందన్నారు. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగం వలన పలు రకాల క్యాన్సర్స్, సంతాన ఉత్పత్తి సమస్యలు, పర్యావరణ కాలుష్యం పెరుగుతుందని, ప్రజారోగ్య, పర్యావరణ రక్షణ దృష్ట్యా ప్రతి ఒక్కరూ నిషేధంకు సహకరించాలని కోరారు. నిషేధ నిబంధనలు ఉల్లంఘన చేసే వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

## విజయ క్లినిక్ ల్యాబలెటరీ ప్రారంభం

**పెదకాకాని, మేజర్ న్యూస్:–**



మండల పరిధిలోని వెనిగండ్ల పాలి మేర సెంటర్లో ఆర్ఎంపి అసోసియేషన్ వారు ఆర్.ఎంపిలు శివాజీ,వసంత విజయ క్లినిక్ ల్యాబరేటరీ శుక్రవారం ప్రారంభి చారు. కార్యక్రమంలో ఆర్ఎంపీలు సుబ్ర హ్మణ్యం, గోపి, అబిబుల్లా తదితరులు పాల్గొన్నారు.

# జీఎంసీ షాపుల అద్దెలు మార్చి నాటికి నూరు శాతం చెల్లించాలి

**బాకీలున్న షాపులన్నీ సీజ్ చేస్తాం**

**వ్యాపారులకు నగర కమీషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరిక**

**గుంటూరు నగర పాలక సంస్థ,మేజర్ న్యూస్ :**



గుంటూరు నగర పాలక సంస్థకు చెందినా షాపుల అద్దెలు మార్చి నాటికి నూరు శాతం చెల్లించాలని, బాకీలున్న షాపులను సీజ్ చేయడానికి రెవిన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని నగర కమీషనర్ పులి శ్రీనివాసులు ఆదేశించారు. శుక్రవారం స్థానిక లీలా మహల్ ఎదురుగా గల నగర పాలక సంస్థ షాపింగ్ కాంప్లెక్స్ లోని షాపుల లీజు దారులు 2024–25 ఏడాదికి సంబంధించిన అద్దె మొత్తాన్ని కమీషనర్ ఛాంబర్ లో కమీషనర్ కి అందజేశారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ లీలా మహల్ ఎదురు ఉన్న నగర పాలక సంస్థ 21 షాపుల లీజుదారులు పూర్తి అద్దె రూ. 10,99,245 చెల్లించారని, అలాగే మిగిలిన షాపింగ్ కాంప్లెక్స్ వాళ్లు కూడా అద్దెలు చెల్లించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. సకాలంలో అద్దెలు చెల్లించని షాపులను సీజ్ చేస్తామని స్పష్టం చేశారు. ఇప్పటికే కాంప్లెక్స్ ల వారీగా షాపుల అద్దెలు, బకాయిల పై వివరాలు తీసుకున్నామని, మార్చి 1 నుండి సమగ్ర యాక్షన్ ప్లాన్ చేపడతామన్నారు. సదరు కార్యక్రమంలో ఆర్.ఓ షాదిక్ బాషా, ఆర్.ఐ కాశియ్య, షాపుల లీజు దారులు పాల్గొన్నారు.

# మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలి




ఏ ఎన్ యు/ పెదకాకాని మేజర్ న్యూస్ :– మానవ కార్యకలాపాల యొక్క ఆర్థిక, సామాజిక మరియు పర్యావరణ అంశాలను కలిపి ఆచరణీయమైన పథకాలను నిర్వచించడమే స్థిరమైన అభివృద్ధి లక్ష్యం అని ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి. కృష్ణయ్య అన్నారు.ఆచార్య నాగార్జున యూనివర్సిటీ పర్యావరణ విభాగం ఆధ్వర్యంలో సామాజిక, ఆర్థిక, పర్యావరణ అభివృద్ధికి అవలంబించాల్సిన సుస్థిర విధానాలు అంశంపై రెండు రోజుల యుజిసి జాతీయ సదస్సు శుక్రవారం వర్సిటీ డైక్ మెన్ ఆడిటోరియంలో ప్రారంభమైంది.ప్రారంభ సదస్సుకు వర్సిటీ ఉపకులపతి ఆచార్య కంచర్ల గంగాధర్ రావు అధ్యక్షత వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన ఏపీ కాలుష్య నియంత్రణ మండలి చైర్మన్ డాక్టర్ పి కృష్ణయ్య మాట్లాడుతూ మానవ జీవన విధానంలో పర్యావరణ పరిరక్షణ అంతర్భాగం కావాలని అన్నారు. కాలుష్య నివారణను ప్రతి ఒక్కరూ సామాజిక బాధ్యతగా స్వీకరించాలని కోరారు. వస్తువులను పునర్ వినియోగించుకోవడం అనేది భారత జీవన విధానం గా ఉండేదని, తిరిగి దానిని మళ్లీ కొనసాగించాల్సిన ఆవశ్యకత నేడు ఎంతైనా ఉందన్నారు. విశ్వవిద్యాలయాల్లో రీసైక్లింగ్ అంశంపై విస్తృత స్థాయిలో పరిశోధనలు చేపట్టాలన్నారు.కార్యక్రమంలో పర్యావరణ విభాగ అధ్యాపకులు డాక్టర్ వి సుభాషిని, డాక్టర్ కె. శశిధర్, భారతి దాసన్ యూనివర్సిటీ అధ్యాపకులు ప్రొఫెసర్ వెంకటాచలం, మహారాష్ట్ర పెర్గో సన్ కళాశాల అధ్యాపకులు తన్వి యోగేష్ భరద్వాజ్, అమీర్ ముల్లా, ఆశిష్, మానవనురుల అభివృద్ధి విభాగ అధ్యాపకులు ఆచార్య తులసీదాస్, పరిశోధకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## సర్వేను సమగ్రంగా నిర్వహించండి

**- వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి. రవి**



**ముప్పాళ్ళ, మేజర్ న్యూస్ :**

ఇంటింటా జరుగుతున్న క్యాన్సర్ సర్వేను సమగ్రంగా నిర్వహించి, మార్చి 30వ తేదీలోగా పూర్తి చేయాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి బి రవి అన్నారు. మండలంలోని దమ్మాలపాడు గ్రామంలో జరుగుతున్న సర్వేను, శుక్రవారం డ్రైడే కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ప్రతి శుక్రవారం తప్పనిసరిగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించాలని పారిశుద్ధ్యాన్ని మెరుగు పరచాలని ఆదేశించారు. పరిసరాల పరి శుభ్రత పట్ల సిబ్బంది అప్రమత్తంగా ఉండాల న్నారు. అనంతరం క్యాన్సర్ పై స్థానికులకు వైద్య సిబ్బంది అవగాహన కల్పిస్తున్న తీరును ఆయన పరిశీలించి, పలు సూచనలు చేశారు. కార్యక్ర మంలో జిల్లా మలేరియా అధికారి రత్నాకర్, సిహెచ్ఓ హర్షవర్ధన్, ఆరోగ్య విస్తరణాధికారి పీటర్ డేనియల్, స్థానిక ఏఎన్ఎం మస్తాన్ బి,రహమాన్, ఆశా వర్కర్లు, తదితరులు ఉన్నారు.

## అందరి సహకారంతో ఒత్తిడి లేని విధి నిర్వహణ

**కార్యాలయాలకు వచ్చే పౌరులకు సముచిత గౌరవం కల్పించండి**

**సహకరించని ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు.. మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ.**



**సత్తెనపల్లి రూరల్, మేజర్ న్యూస్ :**

మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి ఒక్క సిబ్బంది సహకరించడంతోనే ఒత్తిడి లేని విధి నిర్వహణ చేశానని, కార్యాలయాలకు వచ్చే పౌరులను గౌరవించి సేవలందించాలని మున్సిపల్ కమిషనర్ కొలిమి షమ్మీ అన్నారు. శుక్రవారం బదిలీపై వెళ్తున్న షమ్మీని కార్యాలయ సిబ్బంది అధికారులు ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలోఅందరూ కలిసి షమ్మీను,వారి సతీమణినిలి ఘనంగా పూలమాలలు,పుష్పగుచాలు, దు శాలువలతో సత్కరించారు.కమిషనర్ షమ్మీ మాట్లాడుతూ కార్యాలయంలోని ప్రతి ఒక్కరి సహకారం లేనిదే ఇంత పేరు నాకు వచ్చేది కాదని,మీ ద్వారానే మీ మనసుల్లో నేను ఈరోజు ఇంత స్థానం సంపాదించుకున్నానని ఉద్వేగంగా మాట్లాడారు. మీరందరు కూడా రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి అధికారులకు ఇలానే తోడ్పాటు అందించాలన్నారు. ఉద్యోగులకు సహనం ఓర్పు అనేది ప్రతి ఒక్కరికి ముఖ్యమని,దాన్ని అలవరుచుకోవాలని,అలా ఉంటే ఉద్యోగ పరంగా ఏ వత్తిడి ఉండదని,ఉన్నత స్థితికి వెళ్లడానికి మరో మార్గమన్నారు..ఈ కార్యక్రమంలో గుంటూరు కార్పొరేషన్ డీఈ మధు,డీయి వెంకట రమణ ,ఏఈ సాగర్,మేనేజర్ సాంబశివరావు,శానిటరీ ఇన్స్పెక్టర్ సారథి,టీపీఓ,ఆర్వో,ఆర్ఐ, తదితరులు పాల్గొన్నారు.

## ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో బాధ్యతగా ఉండాలి




**గుంటూరు, మేజర్ న్యూస్ :** ఉమ్మడి కృష్ణా – గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలల్లో ప్రిసైడింగ్ అధికారుల సూచనల మేరకు అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పోలింగ్ కేంద్రాల్లో కేటాయించిన విధులు బాధ్యతగా నిర్వహించాలని రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఎస్ ఆర్ శంకరన్ హాల్లో ఉమ్మడి కృష్ణా –గుంటూరు పట్టభద్రుల శాసన మండలి నియోజకవర్గ ఎన్నికలకు సంబంధించి అసిస్టెంట్ ప్రిసైడిండ్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో రిటర్నింగ్ అధికారి మరియు జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి జిల్లా రెవెన్యూ అధికారి ఖాజావలి తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎస్ నాగలక్ష్మి మాట్లాడుతూ పోలింగ్ కేంద్రాల్లో అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు మొదటి పోలింగ్ అధికారిగా ఓటర్ల జాబితా మార్కింగ్ చేసే కీలకమైన బాధ్యత వుంటుందన్నారు. పోలింగ్ ముందు రోజు పోలింగ్ మెటీరియల్ తీసుకోవడం నుండి పోలింగ్ కేంద్రాలు సిద్ధం చేయుట, పోలింగ్ నిర్వహణ బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కు సిద్ధం చేయడం, పోలింగ్ ముగిసిన తరువాత బ్యాలెట్ బాక్సులు, ఎన్నికల సామాగ్రి రిసెప్షన్ సెంటర్లలో అప్పగించే అన్ని ప్రక్రియాలప ఏపిఓ లకు పూర్తి అవగాహన కలిగి వుండాలని , ప్రిసైడింగ్ అధికారులకు అవసరమైన సహకారం అందించాలన్నారు. ఏపిఓ ల విధులపై పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా వివరించారు. బ్యాలెట్ బాక్సులు పోలింగ్ కు సిద్ధం చేయుట, పోలింగ్ ముగిసిన తర్వాత సీల్డ్ చేయడంపై ప్రాక్టికల్ గా శిక్షణ అందించారు.సమావేశంలో అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులు పాల్గొన్నారు.

## మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు ఘనంగా ఏర్పాట్లు







**పెదకాకాని, మేజర్ న్యూస్ :** మహాశివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాల్లో దాతల సహకారం కోరుతున్నామని ఆలయ డిప్యూటీ కమిషనర్ గోగినేని లీలా కుమార్ తెలిపారు. ఈనెల 23వ,తేదీ నుండి వారం రోజులు పాటు జరిగే ఈ మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాలకు రాష్ట్రవ్యాప్తంగా ప్రాధాన్యత సంతరించుకుంటాయి. ఈ నేపథ్యంలో 50 వేల మంది భక్తులు ఈ ఉత్సవాలలో పాల్గొని దర్శించుకుంటారని అంచనా వేస్తున్నట్లు లీలా కుమార్ తెలిపారు. మహా శివరాత్రి కళ్యాణ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై శుక్రవారం ఆయన మాట్లాడారు ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ మాట్లాడుతూ భక్తులకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయి అన్నారు. అయితే ఇక్కడ ప్రతి ఏటా నిర్వహించే వివిధ కార్యక్రమాల్లో దాతలు పాలుపంచుకోవడం పరిపాటగా ఉందన్నారు. ఈ క్రమంలోనే ఈ ఏడాది కూడా భక్తుల నుండి సహాయ, సహకారాలను కోరుతున్నామని తెలిపారు. గత ఏడాది హుండీ ఆదాయం ఈ ఏడాది హుండీ ఆదాయం ఎక్కువగా రాగలదని ఆయన తెలిపారు. స్వామివారి తెప్పోత్సవ సందర్భంగా చెరువు వద్ద గజ ఈతగాళ్లతో పాటు ఇతర ఏర్పాట్లు పరిశీలించామన్నారు. ఇప్పటికే రెవిన్యూ, పోలీస్ వివిధ శాఖలతో సమీక్షలు నిర్మించామని, ఈ మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు ఇప్పటి నుండే అన్ని శాఖల సమన్వయంతో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. అయితే ఈ ఏడాది మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై ఆయన తెలిపిన వివరాలిలా ఉన్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో నిరంతరం విద్యుత్ సౌకర్యం కోసం సంబంధిత విద్యుత్ శాఖ కోరినట్లు తెలిపారు. ఈ వారం రోజులు విచ్చేసే భక్తులకు అన్నదానం చేసేందుకు రాతలతో ఏర్పాట్లు జరుగుతున్నాయి.

### దాతలూ.. చేయూతనివ్వండి

- 25వేల మందికి అన్నదానం ఏర్పాట్లు
- 24 గంటలూ వైద్య సదుపాయం
- డిప్యూటీ కమిషనర్ లీలా కుమార్ వెల్లడి

**వైద్య సదుపాయం**

వారం రోజులు పాటు జరిగే మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు 24 గంటలు వైద్యులు, నర్సులు, మందులు అందుబాటులో ఉంటాయి.

**విద్యుత్ సరఫరా**

మహా శివరాత్రి బ్రహ్మోత్సవాలలో ఎటువంటి ఆటంకాలు కలుగకుండా నిరంతరంగా విద్యుత్ సరఫరా చేయుటకు ఏర్పాటు చేస్తున్నారు. ఆలయ ప్రాంగణంతో పాటు, చెరువు వెంబడి విద్యుత్తును ఏర్పాటు చేస్తున్నాము.

**త్రాగునీరు**

రోడ్డు వెంబడి శివాలయం వరకు మినరల్ వాటర్ ను వివిధ ప్రదేశంలో ఏర్పాటుచేసిన మినరల్ వాటర్ ను, క్యూ లైన్ లలో కూడా మంచి నీటిని బాటిల్స్ ను అందిస్తారు.

**పార్కింగ్**

జాతీయ రహదారి దగ్గర నుండి వచ్చే వాహనాలను యాగంటి అపార్ట్మెంట్ వద్ద పార్కింగ్ చేసే విధంగా ఏర్పాటు.

**సెక్యూరిటీ**

బ్రహ్మోత్సవాల సందర్భంగా పర్మినెంట్ గా ఏర్పాటు చేసిన 70 సీసీ కెమెరాలతో పాటు భక్తుల రద్దీన్ ని దృష్టిలో ఉంచుకొని 10 సీసీటీవీలో ఏర్పాటు చేస్తున్నారు.


విలేకరులు కావలెను

నేటి దినపత్రిక సూర్య

అక్షరానికి నైతికతను అద్ది దేశవ్యాప్తంగా 23 ఎడిషన్లతో సామాజిక న్యాయం వైపు మళ్ళించే యజ్ఞం "నేటి దినపత్రిక సూర్య" చేపట్టింది, అనితర సాధ్యం కాని ఎన్నో లక్ష్యాలను అధిగమించింది. ఈ యజ్ఞంలో "నేటి దినపత్రిక సూర్య" అక్షర సైనికులను మరి కొంత మందిని నియమించుకోవాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పల్నాడు, గుంటూరు జిల్లాలలో ఖాళీగా ఉన్న మండలాలకు విలేకరులకు నియమించుకోవదలిచాము. కావలెను. ఆసక్తిగల వారు ఈ క్రింది మండలాలకు ఈ నెల 31వ తేదీలోగా ఇంటర్వ్యూకి ఈ క్రింది అడ్రస్సులో సంప్రదించగలరు.

1.తాడికొండ, 2. తుళ్ళూరు, 3. మేడికొండూరు, 4. ఫిరంగిపురం, 5. ప్రత్తిపాడు, 6. పెదనందిపాడు, 7. కాకుమాను, 8.వట్టిచెరుకూరు, 9.అమరావతి, 10.గుంటూరు రూరల్, 11.గుంటూరు జిల్లాపరిషత్, 12. దాచేపల్లి, 13. బొల్లాపలి, 14. పెదకూరపాడు, 15. పొన్నూరు

పి. బాలు (చిన కొండయ్య)
బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా. సెల్ : 9705554777

జిల్లా ఇన్‌చార్జిలు : జి.శ్రీనివాసరావు సెల్ : 9959426987 ఆర్.డి.నాయక్ సెల్ : 8897455466

ఉమ్మడి గుంటూరు జిల్లా ప్రాంతీయ కార్యాలయం, 9/1, అరండల్‌పేట, గుంటూరు.



నేటి దినపత్రిక సూర్య కుటుంబ సభ్యులు

నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

"నేటి దినపత్రి సూర్య" ను ఆదరిస్తున్న గుంటూరు, పల్నాడు జిల్లాల్లోని విశేష పాఠకులు, అధికారులు, రాజకీయ నాయకులకు సంక్రాంతి శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం... ఏదైనా వార్తలు, ప్రకటనలు, యాడ్స్, క్లాసిఫైడ్స్, లీగల్ నోటీసులు ఇలాంటి ప్రకటనలను మా ఈ క్రింది పాత్రికేయులకు తెలియజేయగలరు. సరసమైన ధరలకు యాడ్స్ పబ్లిష్ చేయబడును. మా పత్రికలో పనిచేస్తున్న పాత్రికేయ బృందం.

| | | |
|---|---|---|
| పి. బాలు (చిన కొండయ్య)<br>బ్యూరో ఇన్‌చార్జి, ఉమ్మడి గుంటూరు జిల్లా.<br>సెల్ : 9705554777 | జి.శ్రీనివాసరావు<br>గుంటూరు జిల్లా ఇన్‌చార్జి<br>సెల్ : 9959426987 | వి.వెంకటరెడ్డి<br>బొల్లాపల్లి రిపోర్టర్<br>సెల్ : 80191 99991 |
| ఆర్.ధావుర్య నాయక్ (సూర్య ఆర్.డి.)<br>స్టాఫ్ రిపోర్టర్, గుంటూరు జిల్లా.<br>సెల్ : 8897455466 | జి.హిరన్మాయి(కన్నల్)<br>నరసరావుపేట ఆర్‌సి ఇన్‌చార్జి<br>జిల్లా క్రైమ్ రిపోర్టర్ | చెట్టిపోగు కాశి<br>దాచేపల్లి రిపోర్టర్<br>సెల్ : 9963343327 |

| | | | |
|---|---|---|---|
| శేషగిరి రాజు<br>మాచర్ల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 8341408201 | వై.ఏసుబాబు<br>గురజాల ఆర్సీ ఇన్‌చార్జి<br>సెల్ : 9701250872 | బి.పూర్ణచంద్రరావు<br>సత్తెనపల్లి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9866246951 | చెవుల రంగారావు<br>మెడికల్ రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 9490544635 |
| యం.కృష్ణ<br>మంగళగిరి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9393309149 | వి.రవికుమార్<br>తెనాలి ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 99083 38200 | డి. చైతన్య<br>వినుకొండ ఆర్‌సి ఇన్‌చార్జి<br>సెల్ : 9381968453 | పి.లూథర్<br>నరసరావుపేట రిపోర్టర్<br>సెల్ : 7799382078 |
| జి.ఏలియా<br>ముప్పాళ్ళ రిపోర్టర్<br>సెల్ : 9392231959 | బి.సాంబశివరావు<br>రాజుపాలెం రిపోర్టర్<br>సెల్ : 9949382676 | రమేష్<br>దుగ్గిరాల రిపోర్టర్<br>సెల్ : 9866782780 | ఎస్.వెంకటేశ్వర్లు<br>పెదకాకాని రిపోర్టర్<br>సెల్ : 9948175840 |
| కె.నాగరాజు<br>రిపోర్టర్, గుంటూరు<br>సెల్ : 7799881000 | డి.రమేష్<br>ఈపూరు రిపోర్టర్<br>సెల్ : 9110734898 | పి.లక్ష్మీనారాయణ<br>నూజెండ్ల రిపోర్టర్<br>సెల్ : 9666474953 | ఎస్.కె. రవూఫ్<br>శావల్యాపురం రిపోర్టర్<br>సెల్ : 7989434737 |
| అక్కిరెడ్డి<br>నరసరావుపేట మెడికల్ రిపోర్టర్<br>సెల్ : 9849134987 | బి.గురవయ్య<br>వినుకొండ క్రైం రిపోర్టర్<br>సెల్ : 9908340426 | వి.లక్ష్మీనారాయణ<br>రెంటచింతల రిపోర్టర్<br>సెల్ : 8500079075 | పి.వెంకటేశ్వర్లు<br>దుర్గి రిపోర్టర్<br>సెల్ : 8185815858 |
| టి.శ్రీకాంత్<br>వెల్దుర్తి రిపోర్టర్<br>సెల్ : 9912818723 | పి.మణికంఠ<br>మాచర్లటౌన్ రిపోర్టర్<br>సెల్ : 7013169885 | ఎస్.డి.మహబూబ్<br>మాచర్ల క్రైం రిపోర్టర్<br>సెల్ : 9989124898 | ఎం.కోటేశ్వరరావు<br>మాచవరం రిపోర్టర్<br>సెల్ : 6303775169 |
| డి.మల్లికార్జునరావు<br>యడ్లపాడు రిపోర్టర్<br>సెల్ : 8309237441 | రమేష్<br>క్రోసూరు రిపోర్టర్<br>సెల్ : 9493148828 | ఎస్.విజయభాస్కర్<br>గుంటూరు రిపోర్టర్<br>సెల్ : 9440822538 | షేక్ నాగూర్<br>నకరికల్లు రిపోర్టర్<br>సెల్ : 98489 26300 |
| పి.ఆనంద్<br>వినుకొండ రూరల్ రిపోర్టర్<br>సెల్ : 8125125239 | నాగరాజు<br>మంగళగిరి టౌన్ రిపోర్టర్<br>సెల్ : 9032258913 | రమేష్<br>నరసరావుపేట రూరల్ రిపోర్టర్<br>సెల్ : 7075942600 | "నేటి దినపత్రిక సూర్య"<br>ఉమ్మడి గుంటూరు జిల్లా కార్యాలయం.<br>9/1, అరండల్‌పేట, గుంటూరు. |